www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 27 | ఆగస్టు | 2026 | పేజీలు: 08




## పట్టుబడ్డది... ఇద్దరు రిమాండ్‌లో

# ఒక్కరేలా!

ఎక్సైజ్ శాఖ... ఇంత నిర్లక్ష్యమా?

స్టేషన్ నుంచి నిందితుడు జారిపోతే బాధ్యత ఎవరిది?

కోర్టుకు అసలు విషయం ఎందుకు చెప్పలేదు?

సీఐ, కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ చర్యలు

అయినా వీడని అనుమానాలు

ఎక్సైజ్ శాఖలో అంతర్గత విచారణకు దారితీసిన వ్యవహారం



**భద్రాచలం / అక్షిత న్యూస్:** గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని ప్రభుత్వం ఒకవైపు ప్రకటిస్తోంది. అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు. మరి ప్రభుత్వ యంత్రాంగం కళ్ల ముందే పట్టుబడిన గంజాయి నిందితుడు స్టేషన్ నుంచి తప్పించుకుంటే... అసలు బాధ్యత ఎవరిది? భద్రాచలం ఎక్సైజ్ శాఖలో తాజాగా వెలుగులోకి వచ్చిన వ్యవహారం ఇప్పుడు ఇలాంటి అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. గంజాయి తరలిస్తున్నారనే అనుమానంతో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న అధికారులు... వారిలో ఒకరు రిమాండ్‌కు వెళ్లాల్సిన సమయంలో తప్పించుకున్నట్లు సమాచారం. అయితే ఆ విషయం పోలీసులకు ఫిర్యాదు చేయకుండా, కోర్టుకు సమర్పించిన రికార్డుల్లో ఒకరినే నిందితుడిగా ..మిగతా 2లో





# రహదారిపై రక్తపుటేరు!

ఆరుగురిని కబళించిన మృత్యువు

నిద్రలోనే మృత్యువు కబళింపు

14 మందికి తీవ్ర గాయాలు

ఆసుపత్రిలో ఆర్తనాదాలు

చిమ్మ చీకటిలో క్షతగాత్రుల హహకారాలు




**కోదాడ, అక్షిత ప్రతినిధి:** రహదారి రక్తపుటేరును తలపించింది. కంటైనర్ లారీ రూపంలో మృత్యువు ఆరుగురిని కబళించింది. మరో 24 మందిని క్షతగాత్రులను చేసింది. కోదాడ ఆసుపత్రి ఆర్తనాదాలతో విషాదం అలుముకుంది. గమ్య స్థానానికి చేరుకుని హాయిగానిద్రలేవాలనుకున్న ప్రయాణికుల ఆశలు మార్గమధ్యంలోనే ఆవిరయ్యాయి. కనురెప్ప మూసి తెరిచేలోపే మృత్యువు కంటైనర్ రూపంలో దూసుకొచ్చి ఆరుగురి ..మిగతా 2లో




## నేడు స్వామి నారాయణ

# రేపు నమో వేంకటేశాయ

ఖమ్మం అభివృద్ధికి పుణ్యక్షేత్రం అదే తుమ్మల మంత్రం

సామాజిక వేత్త లోడిగ వెంకన్న యాదవ్



**ఖమ్మం /అక్షిత బ్యూరో:** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా దేశ విదేశాల్లో సిబియస్ ఈ ఆంగ్ల విధ్యా భోదనతో పేరుగాంచిన స్వామి నారాయణ గురుకుల పాఠశాల కు శంకుస్థాపన చేశారు తుమ్మల. రఘునాథ పాలెం మండలం జింకలతండాలో తుమ్మల చొరవతో ఇది సాధ్యమైంది. దీనికి గాను 13.10 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. 1 నుండి 12 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన విద్యార్దులతో పాటు పది శాతం పెద విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు తుమ్మల శ్రీకారం చుట్టారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న తమ్మల ఖమ్మం మెడికల్ ..మిగతా 2లో

## అప్రమత్తతతోనే

# అందరికి ఓటు

వచ్చే 15 రోజులు బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా వచ్చే 15 రోజులు బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్‌ఏలు) అప్రమత్తంగా పనిచేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సూచించారు. సంగారెడ్డిలోని క్లాసిక్ గార్డెన్‌లో బీఎల్‌ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో దశలో జరుగుతున్న గ్రామ సభలకు బీఎల్‌ఏలు తప్పనిసరిగా హాజరై ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు. గైర్హాజరు, వలస, మరణించిన ..మిగతా 2లో

## అప్రమత్తతతోనే అందరికి ఓటు

మొదటి పేజీ తరువాయి...

పునరావృత ఓట్లను (ఏఎస్‌డీడీ) క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు అనుమానాస్పద ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని సుమారు 64 వేల ఓట్లపై స్పష్టత వచ్చే వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. గణన పత్రాలు అందని అర్హులైన ఓటర్లకు ఫారం-6 అందజేసి వారి ఓటు హక్కును పరిరక్షించాలని, మరణించిన లేదా గైర్హాజరుగా నమోదైన ఓటర్ల ఇళ్లకు వెళ్లి వాస్తవ పరిస్థితులను నిర్ధారించుకోవాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణకు ఇదే కీలక అవకాశమని, ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెన్నెల గద్దర్, ప్రీతమ్, దయాకర్, చైతన్య తదితరులు పాల్గొని బీఎల్‌ఏలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

## నేడు స్వామి నారాయణ రేపు నమో వేంకటేశాయ

మొదటి పేజీ తరువాయి...

కాలేజీతో పాటు 350 కోట్ల ప్రభుత్వ నిధుల తో ఇంటిగ్రేట్ పాఠశాలకు శంకుస్థాపన చేసి పనులు ముమ్మరం గా జరిగేలా చూస్తున్నారు.రానున్న రెండు సంవత్సరాలలో ఖమ్మం విద్యాలయంకు కేంద్ర బిందువుగా నిలిచేలా తుమ్మల విశేష కృషి చేస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఒక ప్రక్క విద్యాలయాలకు కృషిచేస్తూనే మరో ప్రక్క ఆద్యాత్మికతకు దైవభక్తి పెంపొందెలా తన అనుభవాన్ని పలుకుబడిని ఉపయోగించి తిరుమల తిరుపతి దేవస్థానంచే తెలంగాణలో మొట్టమొదటి శ్రీవెంకటేశ్వర దేవాలం ఖమ్మంలో నెలకొల్పి దానిచే ధార్మిక అధ్యాత్మిక వేదపాఠశాల స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం కోసం భారీ నిధులతో శ్రీకారం చుట్టారు. వీటికి అనుగుణంగా ఆంద్రా తెలంగాణ జాతీయ రోడ్ల నిర్మాణం చేశారు. దీనిద్వార గ్రీన్ ఫీల్డ్ రోడ్ల విస్తరణ తో పాటు వివిధ ప్రాంతాలను కలుపుతు రహదారులు అనుసంధానం చేశారు. దీనికి తుమ్మల అనుభవం ఎంతగానో ఉపయోగపడింది అని చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వం ను ఒప్పించి అవసరాలకు అనుగుణంగా చేర్పులు మార్పులు చేసి అనుమతులతో పాటు నిధులను బారీగా మంజూరు చేపించండంలో ప్రణాళికలకు రూపకల్పన చేశారు అనడంలో ఏలాంటి సందేహం లేదు. దీనివలన అటు విజయవాడ అమరావతి విశాఖపట్టణం రాజమండ్రి హైదరాబాద్ తో పాటు ఇటు వరంగల్ కోదాడ పలు ముఖ్య పట్టణాలకు సులువుగా రెండు మూడు గంటలలో తమ ప్రాంతాలకు సురక్షితంగా చేరుకొనేలా చేసిన ఘనత తుమ్మలది. సూర్యాపేట ఖమ్మం రోడ్డుతో పాటు రాజమండ్రికి అనుసందానంలో తుమ్మల శ్రమ ఎంతగానో ఉంది. ఖమ్మం పట్టణ రోడ్ల విస్తరణతో పాటు ఖమ్మం పట్టణ సుందరీకరణకు అనునిత్యం ప్రణాళికలు రచిస్తు అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. లకారం చెరువుతో పాటు ఖమ్మం ఖిల్లా కు ప్రాచీన శోభ ఉంది.దానికి అనుగుణంగా ఖిల్లా సుందరీకరణతో పాటు రూప్ వేతో పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దు కొనేలా తుమ్మల కృషి దూరదృష్టి ఎంతగానో ఉంది. ఆసియాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ 150 కోట్ల వ్యయం తో రూపుదిద్దు కొంటుంది రైతులకు ఆధునాతనమైన సౌకర్యాలతో పాటు విశాలమైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ప్రారంభించుటకు సిద్ధమౌతుంది. దీనికి అవసరమైన నిధులు సమకూర్చటంలో తుమ్మల కృషి ఎంతగానో ఉంది. ఖమ్మం పట్టణం మున్నేరు వరద ముంపునకు గురికాకుండా మున్నేరు ఇరుప్రక్కల వరదనివారణ గోడల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. మున్నేరుపై సుందరీకరణతో తీగలవంతేన పూర్తి కావస్తుంది. అదేవిదంగా కైకొండాయిగూడెం యుపిహెచ్ కాలనీ ప్రజలతో పాటు గ్రానైట్ కార్మికులు ఇల్లందు రోడ్ నుండి చుట్టూ తిరిగి వెళ్ళకుండా నేరుగా శ్రీశ్రీ హోటల్ ముందు నుండి ఖమ్మం పట్టణంలోకి నేరుగా వచ్చేవిధంగా యన్ యస్ పి కెనాల్ పై బ్రిడ్జీ నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వంచే అనుతులు తెచ్చి పనులు ప్రారంభించుటకు టెండర్లు ఖరారు చేస్తున్నారు. దీనివల ఇల్లందు రోడ్డు కొంత రద్దీ తగ్గుతుంది. ప్రజలు చుట్టూ తిరిగి ఖమ్మం పట్టణం లోకి రావడం తగ్గుతుంది. ఎంతో కాలంగా అక్కడి ప్రజల చిరకాల ఆకాంక్ష నేటికి తుమ్మల అమలు చేస్తున్నందుకు అక్కడి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీజలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా కు పది లక్షల ఎకరాల కు సాగునీరు అందించాలన్నా తన జీవిత లక్ష్యం కొసం విశేషమైన కృషితో అలుపెరగని పోరాటం చేస్తున్నారు. పనులు పూర్తి కావస్తున్నాయి.

# పట్టుబడ్డది... ఇద్దరు రిమాండ్‌లో ఒక్కరేలా!

మొదటి పేజీ తరువాయి...

చూపించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది.

**ఇద్దరిని పట్టుకున్నప్పుడు... రికార్డుల్లో ఒక్కరే ఎలా మిగిలారు?**

ఆగస్టు మొదటి వారంలో ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు భద్రాచలం పరిధిలో నిర్వహించిన దాడుల్లో ద్విచక్ర వాహనంపై సుమారు 5 కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్లు సమాచారం. పంచనామా అనంతరం వారిని స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది.కానీ కోర్టుకు రిమాండ్‌కు తరలించే సమయంలో ఒక నిందితుడు టాయిలెట్‌కు వెళ్లి వస్తానని చెప్పి అక్కడి నుంచి తప్పించుకున్నాడన్నది ప్రధాన ఆరోపణ. అయితే... నిందితుడు తప్పించుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారా? స్టేషన్ డైరీలో నమోదు చేశారా? ఎఫ్ఐఆర్‌లో వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించారా? లేక... ఒకరినే నిందితుడిగా చూపిస్తూ వ్యవహారాన్ని ముగించారా? ఈ ప్రశ్నలకు సమాధానాలే ఇప్పుడు కీలకంగా మారాయి.









**ఎఫ్ఐఆర్ ఎలా మారింది?**

ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇచ్చిన సమాచారంలో ఇద్దరు వ్యక్తులు ఉన్నప్పటికీ, అనంతరం రికార్డుల్లో ఒకరే మిగిలారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే నిజమైతే... ఇది సాధారణ నిర్లక్ష్యమా? లేక బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నమా?

నిందితుడు తప్పించుకున్న ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో వెంటనే ఫిర్యాదు చేయక పోవడానికి కారణమేంటి? కోర్టుకు నిందితుడు పారిపోయిన విషయాన్ని వెల్లడించకపోవడానికి ఎవరి ఆదేశాలు ఉన్నాయి? ఒక నిందితుడు అదృశ్యమైతే... కేసులో మిగిలిన రికార్డులు యథాతథంగా ఎలా ఉంటాయి? ఇదే ఇప్పుడు ఎక్సైజ్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. అధికారుల సస్పెన్షన్‌తో ప్రశ్నలకు ముగింపు వస్తుందా?

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో శాఖాపరమైన చర్యలు ప్రారంభమైనట్లు సమాచారం. ఘటన జరిగిన సమయంలో విధుల్లో ఉన్న ఎక్సైజ్ సీఐ రహీమున్నీసా బేగంతో పాటు కానిస్టేబుల్ రవికుమార్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే...

**సస్పెన్షన్ చేశారంటే విచారణ పూర్తయినట్టేనా?**

నిందితుడు ఎలా తప్పించుకున్నాడో తేలిందా? ఎవరి నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందో అధికారికంగా వెల్లడించారా? కోర్టుకు సమర్పించిన రికార్డుల్లో మార్పులు జరిగాయా లేదా అన్నది నిర్ధారించారా? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది.

**స్టేషన్‌లో పర్యవేక్షణ ఎక్కడ?**

ఒక నిందితుడు ఎక్సైజ్ స్టేషన్ నుంచి తప్పించుకోవడం చిన్న విషయం కాదు. ముఖ్యంగా గంజాయి కేసులో పట్టుబడిన నిందితుడైతే భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టంగా ఉండాల్సిందే. అయితే స్టేషన్‌లో నిందితుల పర్యవేక్షణకు ఎవరు బాధ్యులు? సెంట్రీ డ్యూటీలో ఉన్న సిబ్బందికే మొత్తం బాధ్యత వదిలేశారా? నిందితులను కోర్టుకు తరలించే ముందు వారి భద్రతపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? స్టేషన్‌లో సిబ్బంది అందుబాటులో ఉండే విధానం ఏమిటి?ఒక నిందితుడు కళ్ల ముందే తప్పించుకునేంత భద్రతా లోపం ఉంటే... రేపు మరింత ప్రమాదకరమైన నిందితుల పరిస్థితి ఏమిటి? గత ఆరోపణలపై విచారణ జరిగిందా?

ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన ఘటనతో పాటు గతంలో కూడా సంబంధిత అధికారిపై పలు ఆరోపణలు వినిపించాయని స్థానికంగా చర్చ జరుగుతోంది. వాహనాల వేలం, బెల్ట్ షాపుల వ్యవహారాలు, మద్యం సిండికేట్లకు సహకారం వంటి అంశాలపై గతంలో ఆరోపణలు వచ్చినట్లు సమాచారం.

అయితే అవి కేవలం ఆరోపణలేనా? వాటిపై శాఖాపరమైన విచారణ జరిగిందా? జరిగితే ఫలితం ఏమిటి? చర్యలు తీసుకున్నారా? లేక ఫైళ్లలోనే ఆ అంశాలు మిగిలిపోయాయా? ప్రస్తుత ఘటనపై విచారణలో భాగంగా గత ఆరోపణలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందా? అన్నది ఉన్నతాధికారులే స్పష్టం చేయాలి.

**గంజాయిపై ఉక్కుపాదం... శాఖలో మాత్రం పర్యవేక్షణ బలహీనమా?**

రాష్ట్ర ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తున్న సమయంలో, దాన్ని అరికట్టాల్సిన శాఖలోనే నిందితుడు తప్పించుకున్నాడన్న ఆరోపణలు రావడం విరుద్ధ పరిస్థితిని సృష్టిస్తోంది. ఒకవైపు గంజాయి రవాణాదారులపై కేసులు...

మరోవైపు పట్టుబడిన నిందితుడే స్టేషన్ నుంచి తప్పించుకోవడం...

ఇది కేవలం ఒక వ్యక్తి నిర్లక్ష్యమా?

లేక వ్యవస్థలోని లోపమా? నిందితుడిని పట్టుకోవడం కంటే... పట్టుకున్న తర్వాత కాపాడటం, కోర్టుకు సురక్షితంగా తీసుకెళ్లడం కూడా అధికారుల బాధ్యత కాదా?

**సమాధానాలు చెప్పాల్సింది ఎవరు?**

ఈ వ్యవహారంపై శాఖాపరమైన విచారణ జరుగుతున్నట్లయితే, అది కేవలం ఇద్దరు సిబ్బందిపై చర్యలతో ముగియకూడదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.నిందితుడు ఎలా తప్పించుకున్నాడు?

ఎందుకు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలేదు? ఎఫ్ఐఆర్‌లో మార్పులు జరిగాయా? కోర్టుకు పూర్తి సమాచారం అందిందా? రికార్డుల్లో ఎవరు మార్పులు చేశారు? దీనివెనుక మరెవరైనా ఉన్నారా? ఈ ప్రశ్నలన్నింటికీ అధికారిక విచారణలో స్పష్టత రావాలి.

ఎందుకంటే... గంజాయి కేసులో పట్టుబడిన నిందితుడు తప్పించుకోవడం ఒక ఘటన మాత్రమే కావచ్చు. కానీ ఆ ఘటనను ఎలా నమోదు చేశారు, ఏం దాచారు, ఏం మార్చారు అన్నదే అసలు ప్రశ్న.

# రహదారిపై రక్తపుటేరు!



మొదటి పేజీ తరువాయి...

ప్రాణాలను బలి తీసుకోగా, మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట గ్రామ సమీపంలోని జాతీయ రహదారి-65పై బుధవారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో జరిగిన ఈ ఘోర ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వైపు 42 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ద్వారకుంట సమీపానికి చేరుకోగానే ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన బస్సు కంటైనర్‌ను బలంగా ఢీకొనడంతో బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. కంటైనర్‌లోని ఇనుప రాడ్లు బస్సులోకి చొచ్చుకు రావడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. ప్రమాద సమయంలో ప్రయాణికులు గాఢనిద్రలో ఉండటంతో ఏం జరిగిందో తెలుసుకునే లోపే పలువురి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. సంఘటన స్థలంలోనే ఆరుగురు మృతి చెందారు. మృతులను సురవరపు షకీనా (విజయవాడ), యాసరపు చిన్ని (ప్రొద్దుటూరు), బొల్లిపంగు మేరీ జోష్నా (విజయవాడ), చెన్నకేశవుల నాగేంద్రబాబు (విజయవాడ), భావన, పిడికిటి లక్ష్మిగా గుర్తించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ప్రమాద స్థలాన్ని పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబ సభ్యుల ఆర్తనాదాలతో ఆసుపత్రి ప్రాంగణం విషాదంలో మునిగి పోయింది. రాత్రి ప్రయాణం చేసి క్షేమంగా ఇంటికి చేరాల్సిన వారు విగత జీవులుగా తిరిగి రావడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఒక్క క్షణంలో కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి బాధ వర్ణనాతీతంగా మారింది. పచ్చని కుటుంబాల్లో ఈ ప్రమాదం కోలుకోలేని విషాదాన్ని మిగిల్చింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వావిలాల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### సర్పంచ్ చిన్న మోహన్ గౌడ్

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పరి. అంజనేయులు



**ఇటిక్యాల అక్షిత ప్రతినిధి:** ఇటిక్యాల మండల పరిధిలోని వావిలాల గ్రామంలో సర్పంచ్ చిన్న మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డీలర్ ఆర్ మధుమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి స్మార్ట్ కార్డు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క స్మార్ట్ రేషన్ కార్డును జాగ్రత్తగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి హాయంలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేయడం సంతోషకరమన్నారు.

గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇబ్బంది



పడకుండా ఈ యొక్క స్మార్ట్ రేషన్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి ఉచిత కరెంటు రూ 500 లకే గ్యాస్ సిలిండర్. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని ఆయన అన్నారు.

ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాముడు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టిందని అన్నారు. గ్రామాలలో ఇల్లు లేకుండా ఉన్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని అన్నారు.

సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఆశయాలతో సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎం. కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పరి ఆంజనేయులు, కామా కాంగ్రెస్ నాయకులు బోయ హరికృష్ణ డీలర్ ఆర్ మదన్ మోహన్ రెడ్డి రాముడు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి శంకర్ నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ బుక్కు కీపర్ సిద్దు గౌడ్ జిపిఓ నరేష్ కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యే నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్ వారి నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పార్టీలకతీతంగా అర్హులైన ప్రజలందరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమే తమ ప్రభుత్వ లక్ష్యమని అనారోగ్యంతో బాధపడుతున్న ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టాల్లో అండగా



ఉండటమే తమ బాధ్యతని,నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘు రాములు,మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య,సురేందర్ రెడ్డి,అవంచ నర్సింహారెడ్డి, రేణురెడ్డి, శివకుమార్, శ్రీశైలం, వివిధ గ్రామాల,మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ నియోజకవర్గంలో ఎంపీ మల్లు రవి పర్యటన

### ఎర్రవల్లి చౌరస్తాలో ఘన స్వాగతం

**అలంపూర్, ఆగస్టు 26, అక్షిత న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు.

గొర్రెలు, షీప్స్ కార్పొరేషన్ చైర్మన్ సరిత తిరుపతయ్య, ఎర్రవల్లి తాజా మాజీ మండల అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



శాలువాలు, బొకేలు, పూలమాలలతో ఎంపీ మల్లు రవి, సంపత్ కుమార్‌ను సత్కరించారు. అనంతరం నెట్టెంపాడు రిజర్వాయర్ సాధన సమితి సభ్యులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీ మల్లు రవికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాలకు సంబంధించి దాదాపు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే నెట్టెంపాడు ప్రాజెక్టు పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సుమారు 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినా రైతుల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. నెట్టెంపాడు ప్రాజెక్టులోని 99, 100, 101 ప్యాకేజీలను పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని సంపత్ కుమార్ స్పష్టం చేశారు.

# బిజ్వారంలో ఇంట్లో చోరీ

### మాజీ ఎంపీపీ రాజారెడ్డి అన్న కృష్ణారెడ్డి ఇంట్లో దొంగతనం



**మల్దకల్/అక్షిత ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. మాజీ ఎంపీపీ రాజారెడ్డి అన్న జిన్ను కృష్ణారెడ్డి ఇంట్లో దొంగలు చొరబడి చోరీకి పాల్పడినట్లు సమాచారం. బాధిత కుటుంబ సభ్యులు హైదరాబాద్ వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మల్దకల్ ఎస్సై కొండ శ్రీహరి ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చోరీకి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి క్లూ లభించలేదని ఎస్సై తెలిపారు. ఆధారాల కోసం పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి 10,000/-వేల ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన మాడుగుల జయరామ్ ఇంటి నిర్మాణం కోసం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 10,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ఇబ్బంది పడుతున్న జయరామ్‌కు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్,మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు సూరమల్ల సుభాష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీల చేత రాఖీ కట్టించుకున్న మల్లు రవి, సంపత్ కుమార్





**అలంపూర్, ఆగస్టు 26, అక్షిత న్యూస్:** రాఖీ పౌర్ణమి సందర్భంగా బ్రహ్మకుమారీలు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పండుగ సమాజంలో ప్రేమ, గౌరవం, బాధ్యత, భద్రత వంటి విలువలను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. మహిళలను సొంత ఇంటి ఆడబిడ్డలుగా గౌరవిస్తూ ప్రతి ఒక్కరిలో సోదరభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమిని సోదరభావం, ఆత్మీయత, పరస్పర గౌరవానికి ప్రతీకగా జరుపుకోవాలని కోరారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# ఘనంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### నగరవ్యాప్తంగా కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు

### ప్రజల ఆశీస్సులతో కరీంనగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్న మేయర్





**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బుధవారం నగరవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో మేయర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ భారీ కేక్‌ను కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి.అనంతరం శివభక్త హనుమాన్ దేవాలయం, కోదండ రామాలయం, మహాశక్తి దేవాలయం లో మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని దేవుడిని, అమ్మవారిని ప్రార్థించారు. మహాశక్తి దేవాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మేయర్ జన్మదినోత్సవం సందర్భంగా తీగలగుట్టపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, వెంకటాద్రి హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

వివేకానంద చౌరస్తాలో ఘనంగా వేడుకలు

తదుపరి బీజేపీ పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో వివేకానంద చౌరస్తా వద్ద అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మేయర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ చౌక్‌లో 39 కిలోల భారీ కేక్ నగర పాలక సంస్థ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 39 కిలోల భారీ కేక్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ కట్ చేశారు. పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు

మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు, పార్టీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బస్టాండ్ చౌరస్తా వద్ద దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొని ప్రజలకు స్వయంగా అన్నప్రసాదం అందించారు.

అలాగే కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర, తోట అనిల్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని "వీరబ్రహ్మేంద్ర వృద్ధుల ఆశ్రమంలో" నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో మేయర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చింతకుంట శాంతినగర్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు మేయర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల ప్రేమాభిమానాలు మరింత బాధ్యతను పెంచాయి ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా నగరవ్యాప్తంగా నిర్వహించిన వేడుకలు, సేవా కార్యక్రమాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని తెలిపారు."నాపై ప్రేమాభిమానాలు చూపుతూ ఆశీర్వదించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, నగర ప్రజలకు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజలు చూపుతున్న ఆదరణ నాకు మరింత బాధ్యతను పెంచుతోంది. వారి ఆశీస్సులతో కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తాను" అని మేయర్ పేర్కొన్నారు.

నగరంలో మెరుగైన మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరవ్యాప్తంగా నిర్వహించిన కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలు మేయర్ కొలగాని శ్రీనివాస్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# స్వేచ్ఛ, మానవత్వం.. మహమ్మద్ ప్రవక్త మార్గం..

### సర్వమత సమానత్వమే ప్రపంచాన్ని నడిపిస్తుంది

### పెద్దపులి నాగారం గ్రామంలో..మిలాద్ ఉన్ నబీ కార్యక్రమం

### పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీ..





**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మత పెద్దల ఆధ్వర్యంలో.. మిలాద్ ఉన్ నబి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది... మత పెద్దలు మాట్లాడుతూ...స్వేచ్ఛ ,సమానత్వం.. మహమ్మద్ ప్రవక్త చూపించిన మార్గాలని, ఆ మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాల్సిన అవసరం . పెద్దపులి నాగారంలో ఇలాద్ ఉన్ నబీ ఏ మతమైనా మంచితనాన్ని, మానవత్వాన్ని, ఐక్యతనే బోధిస్తుందని, అలాంటి బోధనల ద్వారా సమాజాన్ని శాంతి పదం వైపు నడిపించిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని కొనియాడారు. మహనీయుల బోధనల ద్వారా పరస్పర ప్రేమతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సర్వమత సమానత్వమే నాటి నుంచి నేటిదాకా మన దేశాన్ని ముందుకు నడిపిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

### భారీగా ఊరేగింపు..

ఇలాద్ ఉన్ నబీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెద్దపులి నాగారం గ్రామంలో ముస్లింలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పవిత్ర ప్రార్థనల ద్వారా పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భారీ ఎత్తున జరిగిన ఈ ర్యాలీలో..... గ్రామ సర్పంచ్ బండారి లింగం,మహమ్మద్ ఇబ్రాహీం ఖాన్,వార్డు సభ్యులు మహ్మద్ నయీం ఖాన్, మహమ్మద్ షాబుద్దీన్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, గని ఖాన్, అఫ్రోజ్ ఖాన్, అమ్జద్ ఖాన్, అహ్మద్ ఖాన్, ఫిరోజ్ ఖాన్,జాబీర్ ఖాన్ ఫరీద్ ఖాన్, షాను తయాబ్, షాకిర్ ఖాన్, అన్వర్ ఖాన్,ఫిరోజ్ ఖాన్,నవాజ్, సాబేర్ ఖాన్, షేక్ ఫరీద్, షేక్ అమీర్,షేక్ చాంద్ పాషా,రహీం ఖాన్, పాషా ఖాన్, అఫ్సర్ ఖాన్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# పిప్రిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

### పేదోడి సొంత ఇంటి నిర్మాణానికి కృషి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం: అరిగేలా జనార్ధన్




**భీంగల్ ,అక్షితన్యూస్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం పిప్రి గ్రామంలో నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఆసరా రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రభుత్వం చేయాలంటే పథకం ఇందిరమ్మ పథకం నిరుపేద రైతులు నిరుపేద ప్రజలు నిరుపేద కుటుంబాలు ఊహించని ఇందిరమ్మ ఇల్లు కలలో గాని కల నెరవేరుతుంది అని అనుకోకుండానే కల నెరవేరిన ఇల్లు ఇంద్ర మిల్లు సీఎం రేవంత్ రెడ్డి గారు పేదలు ఎవరైనా ఇల్లు కట్టుకోవచ్చని ఏ ఊరిలో గాని గుడిసె ఉండకూడదు అని తన తన సొంత కల నెరవేరాలని కోరుకుంటూ ఇండ్లను సాంక్షన్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు గత పది సంవత్సరాల నుండి ఎక్కడ కూడా కంప్లీట్ కానీ ఇండ్లు ఇంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ పేరుతో ఇంద్రమ్మ ఇల్లు ఊరూరుకు 20 నుంచి 25 ఇండ్లు కంప్లీట్ అవడం జరిగింది ఫస్ట్ పేజీలు సెకండ్ పేజ్ కూడా మరికొన్ని రోజుల్లో వచ్చేస్తుంది ప్రజలు కు అండగా ఉన్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని సర్పంచ్ అరిగెల జనార్ధన్ విన్నవించుకోవడం జరిగింది. దీంట్లో భాగంగా పాల్గొన్నవారు ఉప సర్పంచ్ రంజిత్ జేమ్స్ అలియాస్ పల్లె శ్రీనివాస్ రాజేందర్ గౌడ్ రాజ గంగారం బాలా గౌడ్ మరి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఓటర్లకు ఎస్ఐఆర్ నోటీసులపై హాలియా మున్సిపాలిటీ కమిషనర్ సూచనలు



**అక్షిత న్యూస్ హాలియా 26 ఆగస్టు 2026:** ఆలియా మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ రెండవ దశలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు పురపాలక సంఘం కమిషనర్ కే రవీందర్ రెడ్డి తెలిపారు ముసాయిదా ఓటర్ల జాబితాలో ఓటర్ల పేర్లు తప్పుగా నమోదయి ఉండి సంబంధిత వివరాలతో అనుసంధానం అయిన ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు నోటీసులు అందుకున్న ఓటర్లు పోలింగ్ కేంద్రాల వారిగా హాజరు కావలసిన తేదీ సమయాన్ని తెలియజేసినట్లు తెలిపారు నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన తేదీ సమయానికి ఎన్నికల నమ్మదు అధికారిని సంప్రదించి తమ పేరు మరియు పూర్తి వివరాలకు అవసరమైన ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని కమిషన్ సూచించారు మరింత సమాచారం కోసం సంబంధిత పోలింగ్ కేంద్రానికి చెందిన మండల స్థాయి ఓటర్ అధికారి ఫోన్ నెంబర్ నోటీసులో పొందుపరిచినట్లు తెలిపారు నోటీసులు అందుకున్న హోటల్ అందరూ తప్పనిసరిగా తమకు కేటాయించిన తేదీ సమయంలో హాజరై అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# నేడు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో 33 కేవీ లైన్ పనులు చేపడుతున్న నేపథ్యంలో గురువారం (ఆగస్టు 27) వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఏఈ ఎం.కోటేశ్వరరావు తెలిపారు. రామన్నపేట, వెల్లంకి, తుమ్మల గూడెం, లక్ష్మాపురం సబ్‌స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ 11 కేవీ ఫీడర్లకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు.అయితే రైతుల సౌకర్యార్థం బుధవారం రాత్రి 12 గంటల నుంచి గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు వ్యవసాయ మోటా ర్లకు విద్యుత్ సరఫరా అందుబాటులో ఉంటుందని తెలిపారు. లైన్ పనుల నేపథ్యంలో వినియోగదారులు, రైతులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ ఎం. కోటేశ్వరరావు కోరారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

గురువారం | 27| ఆగస్టు| 2026

## మద్దెలమ్మ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని మణికంఠ నగర్ లో శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో పదవ వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా గణపతి పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, వరసిద్ధి వినాయక నందీశ్వర సహిత శివలింగ మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. శివన నక్షత్ర యుక్త, తులా లగ్నమున యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట తదనంతరము తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. 27న శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం నుండి మహిళా భక్తులచే మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం, అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరుపబడునని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, దేవస్థాన అధ్యక్షులు గుర్రం నరసింహ, కార్యదర్శి గోశిక అంజయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు, మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు బడుగు ప్రకాష్,ఉపాధ్యక్షులు వనం రాజు, చిక్క నరహరి, సహాయ కార్యదర్శి కందగట్ల ఆనంద్, సుంకి రవికుమార్, గోశిక కరుణాకర్, పిల్లలమర్రి యాదగిరి, గోశిక భాస్కర్, కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకరయ్య, రుద్ర యాదగిరి, కోడి వనిత, వనం జయశ్రీ, గడ్డం పద్మ శ్రీ, గోసిక సత్యనారాయణ, గోశిక రవి, గోషిక వెంకటేశం, పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో 1కిలో 70 గ్రాముల గంజాయి స్వాధీనం....!

### గంజాయి విక్రయానికి పాల్పడుతున్న నలుగురు యువకుల అరెస్ట్....




**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి:** ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ ప్రాంతానికి చెందిన నలుగురు యువకులు గంజాయి విక్రయానికి పాల్పడుతున్నారన్న సమాచారంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 1 కిలో 70 గ్రాముల గంజాయితో పాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల ప్రకారం.. పెర్కిట్ ప్రాంతానికి చెందిన నలుగురు యువకులు గంజాయికి అలవాటు పడటంతో పాటు జర్నలిస్టు కాలనీకి చెందిన సమీర్ అనే వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి, ఆర్మూర్‌లోని యువతకు చిన్నచిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తూ లాభాలు పొందుతున్నట్లు సమాచారం అందింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఆర్మూర్ పట్టణ శివారులోని నిర్మానుష్య వెంచర్ వద్ద గంజాయి విక్రయించేందుకు వస్తున్న నలుగురిని పోలీసులు పట్టుకుని విచారించారు. గంజాయిని తలా కొంత పంచుకునేందుకు అక్కడికి వచ్చినట్లు వారు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

విచారణలో నిందితుల్లో ఇద్దరు గతంలో కూడా గంజాయి కేసులో పట్టుబడి జైలుకు వెళ్లినట్లు వెల్లడైంది. వారి వద్ద నుంచి 1.070 కిలోల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**నిందితుల వివరాలు**

ఏ -1: షేక్ సోఫియాన్, 25 సంవత్సరాలు, బొలెరో డ్రైవర్, పెర్కిట్, ఆర్మూర్.

ఏ-2: మహమ్మద్ అమ్జత్ అలీ, 26 సంవత్సరాలు, సెంటరింగ్ పనులు, పెర్కిట్, ఆర్మూర్.

ఏ-3: సల్మాన్ అహ్మద్, 29 సంవత్సరాలు, ఆటో డ్రైవర్, పెర్కిట్, ఆర్మూర్.

ఏ4,రాథోడ్ రాహుల్, 23 సంవత్సరాలు, బార్ టెండర్, పాల్సి తండా, ఆదిలాబాద్.

పోలీసులు గంజాయి విక్రయాలు, వినియోగానికి పాల్పడుతున్న వారిపై నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో కార్టెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**భద్రాచలం అక్షిత న్యూస్:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున భద్రాచలం పట్టణంలోని శుభాష్‌నగర్ కాలనీలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.కాలనీలోని 262 ఇళ్లను తనిఖీ చేసి, అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాలనీలోని వాహనాలను తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని, పెండింగ్ చలాన్లు ఉన్న 82 ద్విచక్ర వాహనాలను గుర్తించి, పెండింగ్ చలాన్లను వసూలు చేశారు. సరైన నంబర్ ప్లేట్లు లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

అనంతరం భద్రాచలం డిఎస్పి కాలనీవాసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.నంబర్ ప్లేట్లను ట్యాంపర్ చేయడం, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.గంజాయి వినియోగం, విక్రయాలు,



అక్రమ రవాణా వంటి మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. గంజాయికి బానిసైన వ్యక్తుల వివరాలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వారిని డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేరాల నియంత్రణలో భాగంగా కాలనీల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, కొత్త వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇచ్చే సమయంలో వారి పూర్తి వివరాలను తెలుసుకుని తగిన ధృవీకరణ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంద్రనగర్‌లో ఘనంగా రక్తదాన శిబిరం

### మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రక్తదాన శిబిరం

### యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**తాండూరు అక్షిత ప్రతినిధి:** తాండూరు పట్టణంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఇంద్రనగర్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఇంద్ర నగర్‌లో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. యువతలో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి ఉపయోగపడేలా రక్తదానం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి హాజరై రక్తదాతలను అభి నందించారు. రక్తదానం చేసిన 20 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. రక్తదానం ఎంతో విలువైన సేవ అని, అన్నారు. మనం ఇచ్చే రక్తం ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలను కాపాడే అవకాశం కల్పిస్తుందని, అన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు.



అనంతరం కంజర్ల ఫౌండేషన్ అధినేత కంజర్ల విజయలక్ష్మి రక్తదాన శిబిరానికి హాజరై రక్త దాతలను అభినందించారు. రక్తదానం చేసిన వారికి పండ్లు పంపిణీ చేశారు. ఇలాంటి సేవా కార్య క్రమాలను మరింతగా నిర్వహించాలని, నిర్వా హకులను ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రజాక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసిం అలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇంద్రనగర్ వార్డు సభ్యులు, కార్యకర్తలు, యువకులు, రక్తదాతలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు...!

## కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి....!

## గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి



**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి:** నిజామాబాద్ పట్టణంలో మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ అలీ షబ్బీర్, మహేష్ కుమార్ గౌడ్‌లు.. ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, కరుణ, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

**మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం: షబ్బీర్ అలీ**

సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వమని అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించుకోవద్దని సూచించారు.



తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి, కరుణ, సహనం, సోదరభావం మార్గంలో సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ లౌకిక, సెక్యులర్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందని షబ్బీర్ అలీ తెలిపారు. కులం, మతం, భాష, ప్రాంతం అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించడం కాంగ్రెస్ పార్టీ విధానమన్నారు. తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**భారీగా తరలివచ్చిన ప్రజలు**

ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో వేలాది మంది ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ ఆద్యంతం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్, జావిద్ అక్రమ్, కుద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందాన్, అన్వార్, మహమ్మద్ అహ్మద్, కో-ఆప్షన్ సభ్యుడు మహేందర్ సింగ్, ఆసిఫ్, వహీద్ తదితరులు పాల్గొన్నారు. మిలాద్ కమిటీ అధ్యక్షుడు షాయిబ్ రజా, మహమ్మద్ అబ్బు రజా, రషీద్ రజా, ముజాహిద్ ఖాన్, పాప ఖాన్, జావీద్ ఖాన్, కయ్యుమ్, షబ్బీర్ రజాక్, జఫర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొయిన్, సమీ, రియాజుద్దీన్, సఫ్దర్, అఫ్రోజ్ ఖాన్, సాదిక్ సోహైల్, షేక్ మహబూబ్, పర్వేజ్, ఈసా తదితరులతో పాటు మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చని భద్రాచలమే లక్ష్యం

## గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటిన పోలీసు అధికారులు

## మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణకూ ప్రాధాన్యం: డీఎస్పీ అరుణ్ కుమార్



**భద్రాచలం, అక్షిత న్యూస్:** భద్రాచలం పట్టణాన్ని పచ్చని వనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్, సీఐ ఎం. నాగరాజు హాజరై మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని నిరంతరం సంరక్షించినప్పుడే పచ్చదనం విస్తరిస్తుందని పేర్కొన్నారు. భద్రాచలాన్ని పచ్చని నగరంగా తీర్చిదిద్దేందుకు గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

మొక్కలు నాటడం ఒక కార్యక్రమంగా కాకుండా వాటి సంరక్షణను నిరంతర బాధ్యతగా తీసుకోవాలని గ్రీన్ భద్రాద్రి సభ్యులు పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు ఆర్. రామకృష్ణ రెడ్డి, సెక్రటరీ రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, పూర్వ అధ్యక్షుడు డా. గోళ్ల భూపతి రావు, న్యాయ సలహాదారు పామరాజు తిరుమల రావు, మహిళా కార్యదర్శి సావిత్రి, ఎస్ఐ రామకృష్ణతో పాటు పోలీసు సిబ్బంది, గ్రీన్ భద్రాద్రి సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు ఒక్క మొక్క నాటి.. భవిష్యత్తును కాపాడాలి" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పచ్చని భద్రాచలం నిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.

## వేద వ్యాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.... ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**గద్వాల అక్షిత ప్రతినిధి:** వేదవ్యాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జన్మదిన వేడుకలను గద్వాల పట్టణంలోని అంధుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ పిసి అశోక్ కుమార్ కి పాఠశాల కరస్పాండెంట్ రంగన్న శాలువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఆ తర్వాత మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న మాట్లాడుతూ మదర్ తెరిసా చేసినటువంటి సేవలను కొనియాడారు. అలాగే ఆమె చూపినటువంటి సేవా మార్గంలో అందరూ నడవాలని రంగన్న అన్నారు. ఈ సందర్భంగా గద్వాల తాలూకా కోఆర్డినేటర్ రాములు మాట్లాడుతూ వేద వ్యాస స్వచ్ఛంద సంస్థ గద్వాల డివిజన్ కో ఆర్డినేటర్ గా నడిపి బచ్చన్న ( జాన్ ) ని నియమిస్తున్నట్లుగా రాములు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ చక్రి నరసింహులు, వెంకటేష్,టీజీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన సుర్కంటి మురళీధర్ రెడ్డి



**వలిగొండ /అక్షిత న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన కాటేపల్లి స్వామి ఇటీవల మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు సుర్కంటి మురళీధర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి, రామాలయం చైర్మన్ వరికుప్పల మల్లయ్య, పూసుకూరి అంజయ్య, బినమోని శ్రీశైలం, జక్కల వెంకటేష్, జక్కల బిక్షపతి, భినమోని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామ ఉప సర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్క దామోదర్ రెడ్డి లు వలిగొండ మండలానికి నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏమి రెడ్డి శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వడ్డేమాన్ మధు, కొమ్మిడి కృష్ణారెడ్డి లు ఉన్నారు

# మెదక్‌లో ఘనంగా మిలాద్-ఉన్-బీ ఉత్సవాలు..

## వైభవంగా బైక్ ర్యాలీ



**కౌడిపల్లి, అక్షిత న్యూస్:** మిలాద్-ఉన్-బీ ఉత్సవాలను పురస్కరించుకుని మెదక్ పట్టణంలో ముస్లిం సోదరులు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా కొనసాగుతూ కొత్త బస్టాండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. మిలాద్-ఉన్-బీ సందర్భంగా నిర్వహించిన జెండా కార్యక్రమంలో కూడా మత పెద్దలు, యువత, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ శాంతి, సోదరభావం, పరస్పర సహకారంతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో మత సామరస్యం, ఐక్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

బైక్ ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, ర్యాలీ కొనసాగే మార్గాల్లో పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ర్యాలీ ప్రశాంతంగా ముగియడంతో నిర్వాహకులు, పాల్గొన్న ముస్లిం సోదరులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆకన్‌పల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండల పరిధిలోని ఆకన్‌పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీ ఎస్ మండల నూతన కమిటీల ఇంఛార్జ్ కృష్ణ, మండల మాజీ అధ్యక్షుడు ఎర్ర గణేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ ఆకన్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బోల్లెపాక ప్రభాకర్, అధికార ప్రతినిధిగా బోల్లెపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ముక్కెర ప్రవీణ్, ముక్కెర తరుణ్, బోల్లెపాక మైపాల్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా సంగెం రాకేష్, కార్యదర్శులుగా బోల్లెపాక నవీన్, సంగెం శివనంద్, సహాయ కార్యదర్శులుగా బోల్లెపాక సందీప్, బోల్లెపాక యాదయ్య, బోల్లెపాక జంగయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇంఛార్జ్ కృష్ణ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మాదిగల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతి ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల మాజీ అధ్యక్షుడు ఎర్ర గణేష్, బోల్లెపాక నరేష్, బోల్లెపాక వినోద్,శేఖర్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సాయి మనీష్...!



**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి :** నందిపేట్‌కు చెందిన సూర్యోదయ హైస్కూల్ విద్యార్థి సాయి మనీష్, తండ్రి ముత్తెన్న , హనుమకొండలో ఈ నెల 26, 27 తేదీల్లో జరుగుతున్న 12వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటున్నాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లో లాంగ్ జంప్, హై జంప్, 60 మీటర్ల రన్నింగ్ విభాగాల్లో సాయి మనీష్ తన ప్రతిభను ప్రదర్శించనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. సూర్యోదయ హైస్కూల్ హెడ్మాస్టర్ నాగరాజు, సూర్యోదయ స్కూల్ కి చెందిన వ్యాయామ ఉపాధ్యాయురాలు కవిత, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్, ఉపాధ్యాయుల బృందం సాయి మనీష్‌కు శిక్షణ, ప్రోత్సాహం అందిస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్న సాయి మనీష్‌కు పాఠశాల యాజమాన్యం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

# వెలిశాల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా మొగిలి రవీందర్ ఏకగ్రీవం



## ఎమ్మెల్యే మందుల సామ్యూల్ గారిని కలిసి ఆశీస్సులు తీసుకున్న నూతన కమిటీ

## శాలువాతో ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే సామేలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధి వెలిశాల గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా మొగిలి రవీందర్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం సభ్యులందరి ఏకాభిప్రాయంతో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ముదిరాజ్ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో, నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మొగిలి రవీందర్ ముదిరాజ్ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామ్యూల్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నూతన అధ్యక్షుడు రవీందర్ ముదిరాజ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వెలిశాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి కావలసిన పూర్తి సాయ సహకారాలను అందిస్తానని, ముదిరాజ్ సంఘం పురోగతికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గారి హామీ పట్ల సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు సోడ భిక్షం, కార్యదర్శి మొగిలి రమేష్, డైరెక్టర్లు రాజశేఖర్, సాయికిరణ్, యాకన్న, సైదులు, సత్తయ్య, ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణు రావు, నాయకులు జాటోతు లకుపతి, బాలాజీ, వీరారెడ్డి, సోమన్న, వగలరాని రమేష్, రాములు నాయక్, యాకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అడవి మామిడిపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ....!

## గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తా వినయ్ కుమార్ రెడ్డి





**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** మాక్లూర్ మండలం అడవి మామిడిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కూన లతా సాగర్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లతా సాగర్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్ రెడ్డిని శాలువాతో సత్కరించి, గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన వినయ్ కుమార్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**రాఖీ కట్టి అభిమానాన్ని చాటుకున్న మహిళలు**

రాఖీ పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూన లతా సాగర్‌తో పాటు అడవి మామిడిపల్లి గ్రామ మహిళలు వినయ్ కుమార్ రెడ్డికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దయాకర్ రావు, అడవి మామిడిపల్లి గ్రామ సర్పంచ్ లతా సాగర్, ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ రఘు, సొసైటీ చైర్మన్ ముల్లంగి అశోక్, చిన్నాపూర్ సర్పంచ్ చిన్న, కౌన్సిలర్లు భూపేందర్, ప్రసాద్, గంగోలి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అలాగే కాంగ్రెస్ నాయకులు గంగాధర్ గౌడ్, ముల్లంగి అశోక్, దామోదర్, శివకృష్ణ, వెంకట్రావు, మోసిన్, రాకేష్ రెడ్డి, చిట్టిరెడ్డి, శ్యామ్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హకీంపేట్ ఆర్టీసీ డిపో టీఎంయూ గౌరవ అధ్యక్షుడిగా జైపాల్ రెడ్డి నియామకం




**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, శామీర్‌పేట్ డివిజన్‌లోని హకీంపేట్ ఆర్టీసీ డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) గౌరవ అధ్యక్షుడిగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ని ఆర్టీసీ కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) రాష్ట్ర అధ్యక్షులు శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామ రెడ్డి ల చేతుల మీదుగా హకీంపేట్ ఆర్టీసీ డిపో టీఎంయూ గౌరవ అధ్యక్షుడిగా నియమితులైన భీమిడి జైపాల్ రెడ్డి కి నియామక పత్రాన్ని అందజేశారు. పలువురు ఆర్టీసీ కార్మికులు, నాయకులు భీమిడి జైపాల్ రెడ్డి ని శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. హకీంపేట్ ఆర్టీసీ డిపో టీఎంయూ గౌరవ అధ్యక్షుడిగా నియమితులైన జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఆర్టీసీ కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో, అలాగే గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన అనేక ఉద్యమాలకు తాను మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని భీమిడి జైపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ అధ్యక్షుడు పవన్ కుమార్, కార్యదర్శి శివకుమార్, నాయకులు తులసిరామ్, శ్రీశైలం, శ్రీనివాస్, వెంకటేష్, కృష్ణ, మాలిక్, పుష్పలత, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, యూనియన్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, తలగామ జగన్, వజ్జల శేషాంత్, పారనంది బాలరాజు, మహమ్మద్ జాఫర్, శ్రీకాంత్, కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.